నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

ఆదివారం | జులై 14, 2024 | www.navatelangana.com

మహిళా రుణాలతో ఆర్థిక అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ

మహిళలకు ప్రభుత్వం ద్వారా అందించే పావలా వడ్డీ రుణాలను, మహిళా సంఘాలకు బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మహిళల కుటుంబ అభివృద్ధి చెందేలా రుణాలను వినియో గించుకో వాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచించారు. నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో గణేష్, విగ్నేశ్వర గ్రామైక్య



సంఘాల కోసం మహిళా కమ్యూనిటీ హాల్‌ను దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాశక్తి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, అందులో భాగంగా కేటాయించిన అన్ని రకాల రుణాలను సద్విని యోగం చేసుకొని గేదెలు, కోళ్ళు, మేకలు, గొర్రెలు కొనుగోలు చేయడంతో పాటు వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. యూనిఫామ్ కుట్టడంలో దీక్షకుంట గ్రామం ముందున్నందున ఒక మహిళకి నెలకి రూ.15 వేలు ఆదాయం వచ్చేలాకార్యక్రమాన్ని తీసుకొని ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని, తిరిగి చెల్లిస్తూ మరిన్ని రుణాలు పొందుతూ అభివద్ధి పథంలో ముందుకు నడవాలనారు. బ్యాంకు ఋణం రూ.45 లక్షలను గ్రూపులకు 15లక్షల చొప్పున మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ, నర్సంపేట మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేష్, దీక్షకుంట స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ రాజకుమార్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు, వివోఏలు, వివో లీడర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మైనార్టీ నాయకుల వినతి

నెక్కొండ మైనారిటీ సంఘ సమస్యలపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్, ఎండీ అన్వర్, మహమ్మద్ అఫ్జల్, షేక్ పాషా, ఇబ్రహీం ఖాన్, షఫీక్, మదార్ పాల్గొన్నారు.

రైతులపై దాడి చేసిన గుమస్తాలపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో రైతులపై దాడి చేసిన గుమస్తాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బాధిత రైతులతో కలిసి గుమస్తాలపై చర్యలు తీసుకోవాలని ఇంతేజార్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం కూర గాయల మార్కెట్‌కు రైతులు రోజువారీగా తాము పండించిన



కూరగాయలను అమ్మడానికి వస్తుంటారని అన్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో సంగెం మండలం వంజరపల్లి గ్రామానికి చెందిన సిరుల రవీందర్, గీసుగొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు అనే రైతులు తమ కూరగాయల బస్తాలను లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో వేయించారని, ఈ క్రమంలో షాప్ నంబర్ 98లో పని చేస్తున్న గుమస్తాలు సునీల్, రంజిత్, వినోద్‌లు ఇక్కడ బస్తాలు ఎందుకు వేశారని రైతులను ఆకారణంగా దూషిస్తూ దాడికి పాల్పడినట్లు తెలిపారు. వెంటనే ఇతర రైతులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పిటిషన్ ఇవ్వాలని కోరగా పిటిషన్ ఇచ్చేందుకు ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు వెళు న్న రైతులపై గుమస్తాలు మరోసారి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. తమపై పిటిషన్ ఇస్తే బాగుండదని హెచ్చరించారు. దీంతో విషయం తెలిసిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని రైతులను ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పిటిషన్ ఇచ్చినట్టు తెలిపారు. రైతులపై దాడి చేసిన గుమస్తాలపై పిడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య, బాధిత రైతులు సిరుల రవీందర్, వెంకటేశ్వరరావు, రాంబాబు, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కొత్తూరు రామ్మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పోస్టర్‌ను ఆవి ష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముది రాజ్‌లను బిసి-డి నుండి బీసీ-ఏకు మార్చాలన్నారు. చెరువులు,



కుంటలపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుంచి 20 వరకు రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ అల్లాడి నర్సయ్య, జిల్లా ముదిరాజ్ మహాసభ యువత ప్రధాన కార్యదర్శి గుండా రాకేష్, జిల్లా ముదిరాజ్ సోషల్ మీడియా పిట్టల రాజు పాల్గొన్నారు.

'మీ సేవ కేంద్రాలను ఎస్సీలకు కేటాయించాలి'

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి పథకంలో భాగంగా మంజూరు చేయనున్న మీ సేవ కేంద్రాలను ఎస్సీ మహిళలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మేకల సదానందం కోరారు. శనివారం మండల పరిధిలోని కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో మీసేవ కేంద్రాల ఏర్పాటుకు ప్రకటన చేస్తున్న



సమయంలో ఎస్సీలకే ప్రాధాన్యత కల్పించాలని చెప్పారని, ముఖ్యమంత్రి ప్రకటన చేసినట్టుగా మంజూరైన మీ సేవ కేంద్రాలను స్థానికంగా మహిళ సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళలనే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైదం బాబు, మాదాసి రమేష్, సుంకర సాంబయ్య, కొయ్యల భాస్కర్, నాంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చెన్నారావుపేట

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మతి స్థిమితం లేకుండా వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 16చింతల గ్రామంలో జరిగిన జంట హత్యలు దారుణ మని, అది క్షమించరాని నేరమని, నిందుతున్ని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారని ఆన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గతంలో జరిగిన సంఘటనలు



గుర్తు చేసుకొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక అమతండాకు చెందిన గిరిజన యువ నాయకుడు ఆత్మహత్య చేసుకుంటే పరామర్శకు వచ్చిన ఆనాటి ఎమ్మెల్యే పెద్ది బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి జాడ లేకుండా పోయిన విషయం మండల ప్రజలకు తెలుసునని విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి చనిపోతే కనీసం పరామర్శకు వెళ్లలేదని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హత్య జరిగిన రోజు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉన్నారని, దానిపై మాజీ ఎమ్మెల్యే అవాకులు, చెవాకులు మాట్లాడటం తనస్థాయికి తగదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభి వద్ధి చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే మతి లేకుండా మాట్లాడటం తగదు అనిభూక్య మోహన్ నాయక్ అన్నారు.

లే అవుట్ అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో అక్రమంగా లే అవుట్ నిర్మాణాలపై వెంటనే విచారణ చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి తహసీల్దార్ విజయ్‌సాగర్‌ను ఆదేశించారు. వర్ధన్నపేటలో డీటీసీపీ పేరిట లేఔట్ ఏర్పాటు చేస్తూ అందులో వెంచర్లు చేసిన భూమి వివాదంగా మారిన విషయం విధితమే. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఇల్లంద గ్రామానికి



చేరుకోగా తమ కుటుంబ సభ్యుల భూమి దారి కబ్జా చేశారని దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని రైతు కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లేఔట్‌లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లగా ఆమె విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ సాగర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వర్ధన్నపేట మున్సిపాలిటీలో ప్రజాపాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కస్తూరీభాగాంధీ పాఠశాలను తనిఖీ చేసి నేరుగా ఉపాధ్యాయుల భోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో మందకోడిగా సాగు

వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపు

రెండోసారి విత్తనాలు విత్తడంతో అధిక భారం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ జిల్లాలో వానాకాలం సాగు మందకోడిగా సాగుతుంది. భారీ వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. తొలకరి వర్షాలు కురియగానే రైతులు పెద్ద ఎత్తున విత్తనాలను విత్తారు. ముఖ్యంగా పత్తి విత్తనాలను విత్తిన రైతులకు వరుసగా వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తని దుస్థితి నెలకొంది. దీంతో రైతులు పత్తి విత్తనాలను మళ్లీ నాటాల్సిన పరిస్థితి రావడంతో పెట్టుబడులు పెరుగుతున్నాయి. జూన్ మాసంలో జిల్లాలో 154.2మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను కేవలం 97మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. జూలై మొదటి వారానికి వ్యవసాయ శాఖాధికారులకు అందిన సమాచారం మేరకు ఈ వానాకాలం సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 3లక్షల2వేల432 ఎకరాలకుగాను 3.13లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తారని అధికారులు అంచనా వేశారు. జూలై మొదటి వారంలో వచ్చిన సమాచారం మేరకు ఇప్పటి వరకు కేవలం 82వేల 588ఎకరాల్లోనే వివిధ పంటలను సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో వరి నాట్లు ఆగస్టు మాసంలో పడే అవకాశాలున్నాయి. దీంతో వరి సాగు విస్తీర్ణం ఇప్పటికిప్పుడు తెలిసే అవకాశం లేదు. పత్తికి సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే సాధారణ సాగు విస్తీర్ణం 1.22లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు 65వేల934ఎకరాల్లో పత్తి విత్తనాలు మొలకెత్తాయని నివేదికలో పేర్కొన్నారు. వానాకాలంలో 3.13లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేసే అవకాశముందని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారులు అంచనా వేశారు. జొన్న, మినుములు, బబ్బెర్లు, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటల సాగు విస్తీర్ణం గణాంకాలు రావాల్సి వుంది. మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 4,681ఎకరాలు అంచనా కాగా ఇప్పటి వరకు 1,685 ఎకరాల్లోనే సాగు చేస్తుండడం గమనార్హం. కంది 280ఎకరాలకు 8ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వేరు శనగ 731ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

పంటలు	సాధారణ విస్తీర్ణం (ఎకరాలలో)	యాసంగి విస్తీర్ణం (ఎకరాలలో)	2024 వానాకాలం అంచనా (ఎకరాలలో)	ప్రస్తుత సాగు (ఎకరాలలో)
వరి	1,06,749	1,03,356	1,34,899	0
కంది	2,249	30	270	8
బబ్బెర్లు	28	59	0	0
మొక్కజొన్న	23,371	99,935	4,681	1,685
జొన్న	27	255	0	0
పెసర	820	70	697	112
మినుములు	91	26	0	0
వేరుశనగ	6,168	436	0	731
నువ్వులు	38	36	0	0
మిర్చి	9,795	3,624	9,137	0
పొద్దుతిరుగుడు	0	7.30	0	0
పత్తి	1,30,908		1,22,326	65,934
ఇతర పంటలు	22,188	14,093	41,481	14,118
మొత్తం	**3,02,432**	**2,21,967**	**3,13,491**	**82,588**

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

వరంగల్ జిల్లాలో జీలుగ విత్త నాలను సబ్సిడీపై రైతులకు అందిస్తున్నారు. ఈ వానాకాలం సీజన్‌లో 4వేల క్వింటాళ్ల సబ్సిడీపై ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ మేరకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 3,530 క్వింటా ళ్లను రూ.1.54 కోట్ల రాయితీపై రైతులకు సరఫరా చేశారు.

వరంగల్‌ను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తా

ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్‌ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన ఎంపీ కావ్యకు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాటా డుతూ ఓరుగల్లు నుంచి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృత జ్ఞతలు తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించిన వర్ధన్నపేట ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామగ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రధాని మోదీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో



కాళ్లు విరిగిన మోదీకి ఒకవైపు బీహార్ సీఎం నితీష్‌కుమార్, మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు చేతి కర్రల సాయంతో నడుస్తున్నాడని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల గడువు మరికొంత కాలం పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్రాన్ని కోరగా గడువును పెంచారని తెలిపారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాయ కత్వంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రస్తావించాలి : జంగా

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయాన్ని పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించాలని ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఎంపీని కోరారు. రైతులకు ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్‌పై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, దానిపై జీఎస్టీ రైతులకు భారంగా పరిణమించిందని, ఈ జీఎస్టీని కేంద్రమే భరించేలా పార్లమెంటులో ప్రస్తావించాలని కోరారు. పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేసిన నేతలను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అలాంటి నేతలను గెలిపించాలని కోరారు. కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో వర్ధన్నపేట నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-తాడ్వాయి

ఎన్ఐటి సూరత్కల్ కర్ణాటకలో సీటు సాధించిన ఉరటం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు (జంపంగవాయి) గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అనుముల శ్రీకాంత్‌కు సరిహద్దు మండలం అయినా మంగపేట మండలానికి



చెందిన జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ ఆధ్వర్యంలో జ్వాలా ట్రస్ట్ దాతల సహకారంతో రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుండి కానీ, దాతలు ఎవరైనా కానీ సహాయం చేయాలని కోరారు. వారు 9490521999 నెంబర్ కు ఫోన్పే గాని గూగుల్ పే గాని చేయాలని కోరారు. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉండి కష్టపడి చదివి ఎన్ఐటి ఎంటెక్ కర్ణాటకలో సీట్ సాధించినందుకు అభినందించారు. కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, కార్యదర్శి మునిగల రాకేష్, ట్రస్ట్ సభ్యులు ఎండీ ఇంతియాజ్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐరన్ బ్రిడ్జికి ఆదిలోనే ఆటంకం

పనులు చేస్తుండగానే ఊడిపోతున్న వెల్డింగ్

నిర్లక్ష్యపు ధోరణిలో ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)





ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి సమీపంలో దొడ్లమల్యాల గ్రామాల మధ్య ప్రవహిస్తున్న జంపన్న వాగుపై నిర్మిస్తున్న ఐరన్ బ్రిడ్జి 'ఆదిలోనే హంస పాదు'లా మారింది. ఒకవైపు పనులు చేస్తుండగానే ఇనుప దిమ్మెలకు అతికించిన వెల్డింగ్ వాటి బరువుకు ఆగలేక ఊడిపోతున్నాయి. గతేడాది ఉధతపైన వరదలకు వాగుపై నిర్మించిన శాశ్వత బ్రిడ్జి కొట్టుకుపోయిన విషయం విధితమే. ఈ వర్షాకాలంలో మల్యాల కొండాయి ఐలాపూర్ గ్రామాల ప్రజలకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. కొద్దిరోజుల నుండి కురుస్తున్న మోతాదు వర్షాలకే జంపన్న వాగులో చిన్నపాటి వరదలు మొదలయ్యాయి. ఆయా గ్రామాల ప్రజలు వాగు దాటి రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. పీకల్లోతు నీటిలో ఒకరినొకరు జంటలు పట్టుకొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకు జీవుడా అంటూ వాగులు దాటుతున్నారు. మంత్రి సీతక్క చొరవ చూపి జంపన్నవాగుపై తాత్కాలిక ఐరన్ ఫుడ్ వంతెన నిర్మాణం చేపట్టడానికి రూ.35లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణం గత రెండు నెలల క్రితమే ప్రారంభించినప్పటికీ కొద్దిపాటి వరదకే పనులు నిలిచిపోయాయి. దాంతో ప్రజలు వాగు దాటలేక నానా అవస్థలు పడుతున్నారు. కాగా వరద తగ్గుముఖం పట్టడంతో మళ్లీ పనులను మొదలుపెట్టారు. గతేడాది వరదలకు బ్రిడ్జి మధ్యలో కొట్టుకుపోయి రెండు చివరల పూర్తిగా వంగిపోయి ఉంది. అయితే తాత్కాలికంగా నిర్మిస్తున్న ఈ ఐరన్ వంతెనను మధ్యలో కొట్టుకుపోయిన సిమెంట్ పిల్లర్ స్థానంలో తిరిగి ఐరన్ పిల్లర్ను నిటారుగా నిలబెట్టి బిగించారు. దీనిపై నుండి రెండు చివరల కొద్దికొద్దిగా ఉన్న బ్రిడ్జిపై ఈ ఐరన్ ఫుట్ వంతెనను నిర్మిస్తున్నారు. అయితే వంతెన విడిభాగాలను వెల్డింగ్ చేసి అతికిస్తున్నారు. కానీ రెండు చివరల బ్రిడ్జి పూర్తిగా వంగిపోయి ఉండడంతో ఫుట్ ఐరన్ బ్రిడ్జి తునికిసలాడుతూ పనివాళ్ల నడుస్తుంటేనే జాయింట్లు ఊడిపోతున్నాయి. కానీ నిర్మాణం పూర్తయ్యాక వరదల సమయంలో ప్రజలు వాగును దాటుతున్న క్రమంలో ఈ జాయింట్లు ఊడిపోతే పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఐటీడీ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన శాశ్వత బ్రిడ్జి వరదలకు నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. తాత్కాలిక ఐరన్ వంతెన పనులు కూడా అలాగే కొనసాగుతున్నాయి. అధికారుల ఆలోచనా లోకమా లేక వారి నిర్లక్ష్యమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మంత్రి సీతక్క లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ఉండడానికి ముందస్తు చర్యలు చేపడితే అధికారులు వారి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ పనులను ఆదిలోనే అంతమందిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పనులు నాణ్యత లోపంతో ఉండకుండా చూడాలని లోతట్టు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

శ్రీరామ్‌పతి కాలువ పైప్‌లైన్లు వెంటనే మార్చాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

శ్రీరామ్‌పతి కాలువ పైపులైన్లను వెంటనే మార్చాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శ్రీరామ్‌పతి కాలువ పిచ్చయ్య పైప్‌లైన్‌ని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరి శీలించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ తూము కింద సుమారు 120 ఎకరాలు



సాగువు తుందని, దీనికి రాంపూర్ కాల్వ పైపులైన్ ద్వారా నీరు రావాల్సి ఉంది. కానీ 30ఏళ్ల కింద వేసిన పైప్‌లైన్ కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఈ పైప్‌లైన్ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్లో నీరు వచ్చే అవకాశం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా ఈ ప్రాంతంలో సకాలంలో పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ బాధావత్ బాలు దారావత్ రాకేష్ మట్ట వెంకట్, పాపిరెడ్డి, ఏనుగు యాదిరెడ్డి, బొప్పుడి పూర్ణచందర్, వేములవాడ రామారావు, పోతరాజు యాదయ్య, వేములవాడ వెంకటేశ్వరరావు అంతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుంచాల తిరుపతిరెడ్డి, కొత్త సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరు

ఇంటి జాగ అడుగుతే కేసులు పెడతారా

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-వాజేడు

నిర్బంధాతో పోరాటలను ఆపలేరని, ఇంటి జాగ అడిగితే గుడిసెవాసులపై కేసులు పెడుతారా అనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గుడిసెల వద్ద నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశంలో సాంబశివ మాట్లాడుతూ పేదల పోరా టాన్ని ఓర్వలేక స్వార్థపరులు గుడిసెలు కూల్చాలని అధి కారులపై ఒత్తిడి చేస్తున్నారని, మండపాక కేంద్రంలో



పోరాటం ప్రారంభించి ఈ నాటికి 10నెలలు పూర్తి అయిందని ఆరోపించారు. ఇప్పుడు పార్కుల పేరుతో వచ్చి గుడిసెలు కూల్చాలని చూస్తున్నారని, కొంతమంది స్వార్థ పరులు పోరాటం గిట్టని వాళ్ళ అధికారులపై ఒత్తిడి చేసి దౌర్జన్యం చేసారని, మహిళలు అని కూడా చూడకుండా దాడి చేసి గుడిసెలు కూల్చేందుకు ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెవాసులు ప్రతిఘటిస్తే కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు జెజ్జరీ దామోదర్, గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కష్ణబాబు, తోలెం ముత్తయ్య, సౌమ్య, పాయం కుమారి, పూనెం కష్ణబాబు, శాంతకుమారి, తదితరలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

నవతెలంగాణ-మంగపేట

వసతి గహాల్లో ఉండి విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య సూత్రాలను తూచా తప్ప కుండా పాటించి వ్యాధుల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నాపాక



యమున అన్నారు. శనివారం చుంచుపల్లి గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో యమున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యమునా మాట్లాడుతూ వైద్య శిబిరంలో సుమారు 75మంది విద్యార్థులను పరీక్షించగా ఇద్దరు జ్వర పీడితులను గుర్తించినట్లు తెలిపారు. మలేరియా కేసులు నమోదు కాలేదని జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపింది. వసతి గహాల్లో ఉండే విద్యార్థులు జ్వరంతో బాధపడితే వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించాలని వసతి గహాల వార్డెన్ లకు సూచించింది. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎస్ రాంబాయి ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ఆశాలు నాగమణి పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిషేధిత గుట్కా కంటైనర్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

నిషేధితగుట్కా కంటైనర్‌ను స్థానిక పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. కంటైనర్ గుట్కా లోడుతో ఢిల్లీ నుండి ఏటురు నాగారం మీదుగా బెంగు ళూరుకు వెళుతుంది. ఈ క్రమంలో పోలీసులు సోదాలు చేస్తుండగా కంటైనర్ వారి కంటబడింది. దాన్ని సోదాలు చేయగా అందులో 175 బస్తాల అంబర్ ప్యాకెట్లు,



35బస్తాల పాన్‌మసాలా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో గుట్కాపై ప్రభుత్వం నిషేధం విధించింది. మరి ఇతర రాష్ట్రాల్లో నిషేధం ఉందా లేదా అనేది పోలీసులు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు. కానీ కంటైనర్ మాత్రం ఇంకా పోలీసులు అదుపులోనే ఉంది.

అంగన్‌వాడీ టీచర్స్, ఆయాల సమస్యపై సీఎం స్పందించాలి

కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ దగ్గర అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్నా రిలే నిరాహార దీక్షలు శనివారం 8వ రోజుకు చేరాయి. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ మద్దతిచ్చి మాటా డుతూ 8రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, 10వ నెంబర్ జీవో తక్షణమే రద్దు చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ



ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్,అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క, పద్మ రాణి, భాగ్య లక్ష్మి పద్మరాణి, మోక్ష రాణి, అరుంధతి, ధనలక్ష్మి, విజయ, రుక్మిణి,సునీత, రమాదేవి, శాంత పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం జులై 14, 2024
www.navatelangana.com

కేవీపీఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఎస్వీవోస్ కాలనీ

జులై 15,16, 17 తేదీల్లో హన్మకొండ నగరంలోని విద్యుత్ భవన్, విష్ణు ప్రియ గార్డెన్ లైన్ హంటర్ రోడ్డులో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, దానికి సంబంధించిన కరపత్రం శనివారం కాజీపేట చౌరస్తాలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు గడ్డం అశోక్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా కేవీపీఎస్ ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు 26 ఏళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, ఎస్సీ ఎస్టీకమిషన్, దళితులకు ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రత్యేక ఉద్యమం నిర్వహించి 101 యూనిట్ల ఉచిత కరెంటు జీవో 342ను సాధించిందన్నారు. కులాంతర వివాహితులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వపరంగా ఆర్థికంగా ఆదుకోవాలని పోరాడి రూ.2.50 లక్షల ప్రోత్సాహకాన్ని సాధించడమేకాకుండా కుల దురహంకారులపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యార్థుల హాస్టల్ సమస్యలపై, పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించింది అన్నారు. నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళిత హక్కులకు సంబంధించిన చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా దళితులను మరింత దారిద్ర్యంలోకి నెడుతున్నారని విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ రిజర్వేషన్లు అందకుండా ప్రయత్నం చేస్తా ఉందన్నారు. తినే ఆహారంపై ఆంక్షలు విధిస్తూ ముస్లిం, మైనార్టీలపై దాడులు చేస్తూ కులమత విభేదాలు సష్టించి, ప్రజలమధ్య విభజనలను పెంచి రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుంది అని అన్నారు. రాబోవు కాలంలో హక్కుల సాధన కోసం, రాజ్యాంగాన్ని రక్షించుటకు, మతసామరస్యాన్ని కాపాడుటకు, సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలులేని సమసమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నాయకులను కార్యకర్తలను రాబోవు సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, ఉద్యోగులు ఆర్థికంగా, హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ ఆవిష్కరణలో కేవీపీఎస్ నాయకులు మొగిలి, సుగుణ, జ్యోతి, రాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలో చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రాంకిషనరాజ్ తెలిపారు. కనీసం 7వ తరగతి విద్యార్హత కలిగిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తి గల మహిళలు 15వ తేదీ జులై 2024 రోజున సాయంత్రం 5 గంటలలోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ రాం కిషన్ రాజ్ తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని వికాస్ మాస్టర్జి హై స్కూల్ నందు శనివారం హనుమకొండ రెడ్డి కాలనీలో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్‌ను ప్రిన్సిపాల్ రాగి వాణి ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగివాణి మాట్లాడుతూ స్కూల్‌లో ఎలక్షన్స్‌ను ఎందుకు నిర్వహిస్తారు అంటే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించటానికి వారికి కావాల్సిన అవసరాలనుభయం లేకుండా ఎలాంటిస్థాయి అధికారులనైనా సంప్రదించటానికి ఇది ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు వికాస్ మాస్టర్జీ స్కూల్‌లో నిర్వహిస్తున్నామన్నారు.

స్కూల్ లీడర్, స్పోర్ట్స్ లీడర్, డిసిప్లిన్ లీడర్‌లాంటి విభాగాల్లో ఉప విభాగాల్లో మొత్తం 24 స్థానాలకి 65 మంది విద్యార్థులకు ఎలక్షన్స్ జరిగాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి, ఏవో కక్కెర్ల నాగరాజు, తదితర టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని రాపాకపల్లికి చెందిన వస్కుల సునీల్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా వారి చిన్ననాటి మిత్రులు శనివారం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాల 2002-03 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు రూ.70,216లు సునీల్ కుమార్తె పేరుపై ఫిక్సడ్ డిపాజిట్ చేసి, రూ. 3500నగదు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో శతవేని రాజ్ కుమార్, పుట్ట రజినీకాంత్,కొలిపాక మహేందర్,మేకల భిక్షపతి, చిరంజీవి, రాజేందర్‌రెడ్డి, బొడ్డు శాంతిసాగర్, బొడ్డు భరత్, మిరాల అశోక్, ఓజ్జ రాజు, శ్రీనివాస్, గాంటే సాంబరాజు, పోసురవి, నాగరాజు, గురు మూర్తి, గుర్రపు దిలీప్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రిన్సిపాల్ పదోన్నతుల కోసం అనర్హులైన జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్ళ పాట్లు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ లో వింత చోద్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఏళ్ళ తరబడిగా ఎదురుచూస్తున్న డిగ్రీ లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్ గా పదోన్నతి కల్పిస్తున్న సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలగు వర్షిణికి కతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలల ఉద్యోగుల సంఘం(టిగారియా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శారద, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సత్య శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

కాగా గత 30 ఏళ్లుగా సొసైటీలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని విద్యార్థుల కోసం నిరంతరం పాటుపడుతున్న డిగ్రీ లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్ గా ప్రమోషన్ ఇవ్వాలని సంకల్పించడం సెక్రెటరీ అంకితభావానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సర్వీసు నిబంధనల ప్రకారం పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులతో పాటు, పిహెచ్ డి అర్హత ఉండాలని తెలిపారు. అలాగే 5 ఏళ్లుగా డిగ్రీ లెక్చరర్ గా బోధనానుభవంతో పాటు డిపార్ట్ మెంటల్ పరీక్షలు పాసై ఉండాలని వారు తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్.06, తేది. 06.02.2023, హయ్యర్ ఎడ్యుకేషన్, (సిఇ-1) తెలంగాణ స్టేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సర్వీస్ స్పెషల్ రూల్స్, యుజి సి నిబంధనల ప్రకారం కూడా పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు, పిహెచ్‌డి అర్హతతో పాటు డిగ్రీ లెక్చరర్లు గా పనిచేస్తున్న వారు మాత్రమే డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్ గా పదోన్నతులకు అర్హులని నిబంధనలు స్పష్ట పరుస్తున్నప్పటికీ స్కూల్స్, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్ కూడా డిగ్రీ ప్రిన్సిపాల్స్ గా పదోన్నతి కోరడం శోచనీయమని తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్‌గా పనిచేయాలంటే డిగ్రీ లెక్చరర్లుగా అనుభవ ముండాలనే కనీస అవగాహన లేకుండా డిగ్రీ ప్రిన్సిపాల్స్ పదోన్నతికోరడం వారి అవగాహన రాహిత్యమన్నారు. అనుభవజ్ఞులు, సమర్థఅధికారిగా పేరున్న సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలగు వర్షిణి ఈ విషయంపై తమ దృష్టి సారించాలని, అనర్హులైన వారి చెక్‌స్లిప్‌లను తిరస్కరించాలని వారు కోరారు.

ఎస్సైని కలిసిన సీపీఎం ప్రతినిధి బృందం



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పస్తం శ్రీనివాస్‌ను సీపీఎం మండల ప్రతినిధి బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఇక్కడే ట్రైనింగ్ చేసి ఎస్ఐగా ప్రమోషన్‌పై ఇక్కడికి రావడం చాలా సంతోషమని అన్నారు. ఎస్సై పి. శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా చట్టం తనపని తాను చేసుకు పోతుందన్నారు. మండలంలోని ప్రజలు, యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు మండలంలో యువత ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ ప్రతినిధి బృందంలో సీపీఎం మండల నాయకులు కుంకాల నారాయణరెడ్డి, గుండెకారి బాబురావు, మడిగే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పడకేసిన ప్రత్యేక అధికారుల పాలన





నవతెలంగాణ-ధర్మసాగర్

పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిందని గ్రామస్తులు, మేధావులు ఆరోపిస్తున్నారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా జనవరిలో సర్పంచ్‌ల పదవీ కాలంముగిసిన తరుణంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు ఒక్కొక్క అధికారికి రెండుగ్రామపంచాయతీలను అప్పగించడంతో వారి పరిపాలన గ్రామాలపైన అంటి ముట్టనట్టుగానే ఉంటున్నాయని చెప్పకనే చెప్పవచ్చు. పెద్దపెండ్యాల గ్రామ పంచాయతీలో నిధులు ఉన్నా అభివృద్ధి అంతంత మాత్రమేనని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రత్యేక అధికారులు పల్లెల్లో చుట్టపు చూపుగా రావడంతో గ్రామపంచాయతీల పాలన అభివృద్ధికి నోచుకోలేక అస్తవ్యస్తంగా మారిపోయింది. దీంతో పారిశుద్ధంపై పర్యవేక్షణ కొరవడంతో ప్రజలు సమస్యలతో సతమవుతూ అనారోగ్యాలబారిన పడుతున్నారు. దీంతో గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులపైనే అధికభారం పడుతుంది. కొన్ని గ్రామపంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడుకున్నారనే వాదనలు కూడా వినవస్తున్నాయి. ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేకపోవడంతో కొన్ని గ్రామాల కార్యదర్శులు నిధులకోసం ఎదురుచూపులు చూస్తూ ఉండిపోయే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని నెలలు గడుస్తున్నా నిధుల బకాయిలు జమకాక పోవడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు పూర్తిగా నిలిచి పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ పంచాయతీల్లో గతంలో చేసిన పనులకే బిల్లు లురాక పోవడంతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత వర్షాకాలంలో గ్రా మాల్లో పారిశుధ్యం మెరుగుపడక పోతే ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడడమే కాకుండా, జబ్బుల బారిన పడే అవకా శాలు ఎక్కువగా ఉంటుందని విశ్లేష కు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టని పక్షం లో పరిస్థితి చేయి దాటి పోయే ప్రమాదం ఉందని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామపంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక అత్యవసర పనులకు ఖర్చుచేసే పరిస్థితి లేక పంచాయతీ కార్యదర్శులు సతమతమవుతున్నారు. దీంతో పారిశుధ్య కార్మికులకు జీతాల మూడు, నాలుగునెలలు అవుతుందని సిబ్బంది ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు, బోర్ల మరమ్మత్తు పనులు, పంచాయతీ ట్రాక్టర్ల మెయింటెనెన్స్, గ్రామాల్లో విద్యుత్ దీపాల నెలనెలా విద్యుత్ బకాయిలు ఇవన్నీచెల్లించాల్సిందే. ఇందుకు నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు అంటి ముట్టినట్టుగా వ్యవహరిస్తున్నా రనే విమర్శలు లేకపోలేదు.

కొన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శి అప్పులు చేసి కార్మికులకు జీతాలు సర్దుబాటు చేస్తున్న ఘటనలు లేకపోలేదు. ఇప్ప టికే ఒక్కొక్క గ్రామపంచాయతీకి రూ.1లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అప్పు చేసి చెల్లిస్తున్న సందర్భాలున్నాయి. పంచాయతీల ప్రత్యేక అధికారులు ఖర్చు విషయంలో ముఖంచాటేయడంతో భారమంతా పంచాయతీ కార్యద ర్శులపైనేపడుతూ వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నార నే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు గ్రామాల పైన దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు, మేధావులు, వివిధపార్టీ నాయకులు తదితరులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





నవతెలంగాణ-కమలాపూర్

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు.ప్రతి నెల ఒకసారి ఆసుపత్రి తనిఖీ చేస్తా అని తెలిపారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరుకావాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ పిల్లాడు పుడితే రూ.12 వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వేలు పాటు కెసిఆర్ కిట్టు ఇచ్చారని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆ సుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నాడని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాఫ్ సమయానికి రావాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఆకస్మిక తనిఖీ చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారి నమ్మకం కలిగించాలని కోరారు. డాక్టర్లుకు ఆసుపత్రికి తన సహాయ సహకారాలు తన కృషి ఉంటుందని తెలియజేశారు. రాజకీయాల కతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యఉంటే తమ వద్దకు తెలియజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కమ్యూనిటీ సూపర్డెంట్ నరేష్ డాక్టర్లు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేయూ అధికారులు

- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల ప్రాణాలతో కాకతీయ యూనివర్సిటీ అధికారులు చెలగాటమాడుతున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి బైరబాక ప్రశాంత్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలన పోతన గర్ల్స్ హాస్టల్ లో శుక్రవారం రాత్రి 10:30 గంటలకు 94 రూమ్ నెంబర్‌లో గదుల్లో పెచ్చులు ఊడి పడడం జరిగింది అన్నారు. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు అన్నారు ప్రమాదం పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగేదన్నారు. ఇదంతా యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరుగుతుందన్నారు. గత 15 రోజుల క్రితం అదే పోతన హాస్టల్ లో ఫ్యాన్ విరిగి ఒక విద్యార్థికి 18 కుట్లు పడడం జరిగింది అధికారులు నిర్లక్ష్యం వలన మరోసారి ఇలా జరిగింది ఎన్నోసార్లు రిజిస్టర్ హాస్టల్ డైరెక్టర్ హాస్టల్ సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఇంతవరకు స్పందించలేదు అన్నారు. యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా పోతన హాస్టల్ను ఖాళీ చేపిచ్చి వేరే హాస్టల్ కు తరలించి విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేసి హాస్టల్స్ కేటాయించాలన్నారు అలాగే కాకతీయ యూనివర్సిటీ కి రెగ్యులర్ విసిని నియమించాలన్నారు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డి వెంటనే తన పదవికి రాజీనామాచాలన్నారు అలాగే ఈ సమస్యలపై కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి వీసీ వాకటి కరుణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే పెద్ద ఎత్తున కాగిత యూనివర్సిటీ లో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ ఉపాధ్యక్షులు పరిమళ, ఏ బి ఎస్ ఎఫ్ కాకి, యూనివర్సిటీ ఇంచార్జి మచ్చ పవన్ కళ్యాణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేపపిల్లల పథకాన్ని కొనసాగించాలి

మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు వెంటనే జమచేయాలి

మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్



నవతెలంగాణ-ఎస్వీవోస్ కాలనీ

ఉచిత చేపపిల్లల పథకాన్ని కొనసాగిస్తూ మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు వెంటనే జమచేయాలని, మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నామినేట్ చేసిన తెలంగాణ మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ని హైదరాబాద్ లోని మత్స్య శాఖ కార్యాలయంలో శనివారం తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి మత్స్య కారుల సమస్యలపై సాయికుమార్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గొడుగు వెంకట్ మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పథకాన్నికొనసాగించాలని, మత్స్య సొసైటిల అకౌంట్లలో నగద వేంటనే జమచేయాలని కోరారు. వరంగల్ నగరంలో 10 ఎకరాల స్థలం కేటాయించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చేపల మార్కెట్ ని నిర్మిచాలని కోరారు. రాష్ట్రంలో నేటికీ మత్స్య వత్తిపై ఆధారపడి సుమారు 10 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయన్నారు. రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4.90 లక్షల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 9 సంవత్సరాలు అవుతుందని మత్స్య పరిశ్రమ అభివద్ధి పట్ల, మత్స్యకారుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్దిష్టమైన ప్రణాళిక ప్రతిపాదనలు లేకుండా తొమ్మిది సంవత్సరాలు గడిచిపోయిందని అన్నారు. భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు, కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జా చేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు, కుంటలు, నదీ పరివాహక ప్రాంతాల భూములను శాటిలైట్ సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేసి కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడి మత్స్యవృత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను పారదర్శకతతో అవినీతి లేకుండా అమలు చేయాలని కోరారు. నేటికీ వందలాది మంది వత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్‌గ్రేషియా ఇన్సూరెన్స్ అందక ఆ కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియ బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గొడుగు వెంకట్ కోరారు.

పబ్లిక్‌గార్డెన్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పబ్లిక్‌గా ర్డెన్‌లో శ్రీకర్ హాస్పిటల్ సహ కా రంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హను మకొండ ఝాన్సీరాణి, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ శ్రీకర హాస్పటల్ వైద్యుడు డాక్టర్ అభిషేక్ బర్లి మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పులు తొంటిలోనే బాల్ మార్పిడి గురించి వివరించారు. అనంతరం 300 మందికి మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీ ఫ్ మార్కెటింగ్ డైరెక్టర్ రమణాకర్ రాజ్, ఝాన్సీరాణి, ఫాస్ట్ జోనల్ చైర్ పర్సన్ ఎం.పద్మజాదేవి, ప్రెసిడెంటు వాణిశ్రీ, సెక్రటరీ సిహెచ్ దేవిక, ట్రెజ రర్ యు.విజయలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ పబ్లిక్‌స్కూల్ గ్రీన్ డే వేడుకలు



నవతెలంగాణ-నయీంనగర్

గ్రీన్ డే సందర్భంగా వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం రోజున స్కూల్లో పిల్లలకు డ్రాయింగ్ ,ఆటల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ నల్ల వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ విధిగా విద్యార్థులు ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటాలని కోరారు. చెట్ల వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, వాతావరణంలో వేడి సాంద్రత తగ్గుతుందని, వర్షపాతం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నల్ల వాసుదేవరెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ క్వార్టర్స్‌లోకి జీపీ కార్యాలయం తరలింపు

నవతెలంగాణ-దామెర

దామర గ్రామపంచాయతీ కార్యాలయాన్ని అద్దె భవనం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని క్వార్టర్స్‌లోకి మార్పు చేశారు. ఇంతకాలం అద్దె భవనంలో కార్యకలాపాలను నిర్వహించారు. అక్కడ సౌలభ్యంగా లేకపోవడం నెలసరి అద్దె చెల్లించాల్సి రావడంతో ఆరోగ్య కేంద్రంలోని ఒక క్వార్టర్స్‌లోకి మార్పు చేయడంజరిగిందని గ్రామస్తులు గమనించాలని ప్రత్యేక అధికారి ఎంపిఓ రంగాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్‌లు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మండలం లోని జక్కలుద్ది తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కాలేజ్‌ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కంప్యూటర్ గదిని, వంట శాలలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి సబ్జెక్టుల వారిగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కలిగించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. భోదిస్తున్న విద్య, అందుతున్న సేవల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అడిగారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, భోజనం, విద్య, పాఠశాల నిర్వహణ సక్ర మంగా జరగాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.విద్యార్థులకు రోజువారీగా అం దిస్తున్న మెనూ గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. జక్కలొద్ది నుండి పాఠశాలకు రహదారి బాగులేనందున రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ భిక్షపతి ఉన్నారు.



దుద్దిళ్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్ రావు

దుద్దిళ్ల కుటుంబంపై అర్ధరహితమైన, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన అనుచిత, అర్ధరహితమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినట్లుగా తెలిపారు. మంథని నియోజకవర్గంలో రౌడి రాజకీయాలు, హత్యలు, అరాచకాలు, అక్రమ వసూళ్లకు కేరాఫ్ అడ్రస్ గా పుట్ట మధు నిలిచిపోయాడని, ఇదంతా నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. మంథని నియోజకవర్గంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న మంత్రి శ్రీధర్ బాబుకు వస్తున్న మంచి పేరును జీర్ణించుకోలేకనే అబద్ధపు ఆరోపణలు చేయడం సిగ్గుసేటన్నారు. రాజకీయ ఉనికి కోసం, బిఆర్ఎస్ పెద్దల మెప్పు, మన్ననలు పొందడం కోసమే మధు ప్రెస్‌మీట్స్ పెడుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం జరిగిన ఎన్నికల్లో పేద బిడ్డను,పెంకుటింట్లో అంబలి తాగి, అటుకులు బుక్కి పెరిగానని ప్రగల్బాలు పలికి ప్రజలను నమ్మించి గెలుపొందిన అనంతరం కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించడం జరిగిందని ఆరోపించారు.పుట్ట కుటుంబ సభ్యులు నియోజకవర్గంలో భయభ్రాంతులకు గురిచేసి, అడ్డొచ్చిన వారిని నిర్దాక్ష్యణ్యంగా నడిరోడ్డుపై హతమార్చిన సందర్భాలు ఇంకా ప్రజలు మరచిపోలేదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు తెచ్చారని, ముఖ్యంగా అందరికి నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతుంటే ఇది గమనించక పుట్ట మధు చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా మధు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ప్రజా సేవ చేస్తున్న దుద్దిళ్ల కుటుంబంపై అసత్యపు వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు కిషన్ నాయక్ పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

41 వేల 200 క్యూసెక్కుల నీరు విడుదల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ పూర్తిగా 85 గేట్లు ఎత్తివేసి 41 వేల రెండు వందల క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు లక్ష్మీ బ్యారేజీ పూర్తిస్థాయి సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా సముద్రం మట్టం లెవెల్ 100 మీటర్లు, ప్రస్తుతం 89.30 లెవెల్ కాగా మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల కురుస్తున్న వర్షాల గోదావరి ప్రణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంలో 41 వేల 200 క్యూసెక్కుల నీరు రావడంతో అంతే మొత్తంలో 85 గేట్లు ఎత్తివేసి దిగువకు వెళ న్నట్లు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ ఈఈ తిరుపతి రావు తెలిపారు. ఈ సంవత్సరం పూర్తిగా మరమ్మత్తుల కారణంగా పూర్తిగా 85 గేట్లు ఎత్తివేసి దిగువకు నీళ్ల వదిలామని తెలిపారు.

వేతనాల కోసం మధ్యాహ్న భోజన కార్మికుల ఎదురుచూపులు

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



నవతెలంగాణ-గణపురం:

మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. 8 నెలలుగా వేతనాలు అందక నరకయాతన పడుతున్నారు. అధి కా రులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అప్పులు తెచ్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నట్లు తెలిపారు. గణపురం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులు వేతనాలు అందక పోవడంతో అప్పులు తెచ్చి విద్యార్థుల కడుపులు నింపుతూ తమ కడుపులు ఎండబెట్టు కుంటున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు వాపోయారు. 8 నెలలుగా వేతనాలు అందకపోవడంతో అప్పులు తీసుకువచ్చి భోజనాలు వండుతున్నామన్నారు. విద్యాశాఖ అధికారులకు మొరపెట్టుకున్నా తమ చేతిలో ఏమీ లేదని ఎస్‌టీవో ఆఫీసులో మీ ఫైల్ ఉందంటూ బుకాయిస్తున్నట్లు తెలిపారు ప్రస్తుతం కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయని అయినప్పటికీ విద్యార్థుల ఆకలి తీర్చేందుకు తాము పస్తులు ఉండి విద్యార్థులకు వండి పెడుతున్నామన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావలసిన వేతనాలు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులు వేడుకుంటున్నారు.

వల్లెంకుంటలో.. ఉచిత కంటి వైద్య శిబిరం..

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం, అమత వర్షిని, అక్షర స్వచ్ఛంద సేవా సొసైటీ భూ పాలపల్లి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25 మందికి కంటి ఆపరేషన్లు అవసరమైనట్లుగా వైద్యులు సూచించారు. వారికి త్వరలో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేపించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో డిప్లమా హెల్త్ అసి స్టెంట్ దినేష్, కిషోర్, యువజన సంఘం సభ్యులు 20 మంది పాల్గొన్నారు.

బెగుళూర్‌లో పోలీసుల కార్డెన్ సెర్చ్..

నవతెలంగాణ- మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల పరిధిలోని బెగుళూర్ గ్రామంలో మహదేవ్‌పూర్ ఎస్సై పవన్ కుమార్, కాలేశ్వరం ఇన్‌ఛార్జ్ ఎస్ఐ చక్రపాణి, పలిమెల ఎస్సై తమాషారెడ్డిల ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామ స్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా, గుడుంబా గంజాయి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసా ంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేప డతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో సివిల్ సీఆర్‌పీఎఫ్ పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

ఈనెల 28న యూత్ కాంగ్రెస్ ఎన్నికలు...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈ నెల 28న యూత్‌కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించనున్నారని మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ జాతీయ వరంగల్ పార్లమెంటరీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ సందీప్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ నాయకులు బడితెల ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి సందీప్ కుమార్ ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాల్లో యూత్ నాయకులుగా నిలబడే వారు ఈనెల 12వతేదినుంచి 20వతేది వరకు ఐవైసీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోపేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి విధి విధానాలను కార్యకర్తలకు వివరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ట్రెడ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన అయిత ప్రకాశ్ రెడ్డిని యూత్ నాయకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో పార్టీ పీసీసీ సభ్యులు చల్లూరి మధు, స్థానిక యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.12 కోట్ల 15 లక్షలతో కొడవటంచ ఆలయ అభివృద్ధి...



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ కొడవటంచ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.12 కోట్ల 15 లక్షల నిధులు మంజూరైనట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగానే కొడవటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్ల 15 లక్షల మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అట్టి నిర్మాణ పనులను సంవత్సరం తిరిగే లోపు పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రూ.12కోట్ల 15లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులు..

ఆలయంలో విమాన గోపురం, అర్ధ మండపం, మహామండపం పనులను రీ-కన్‌స్ట్రక్షన్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అద్దాల మండపం, అల్వార్ నిలయం, పాకశాల, అన్నదాన సత్రం, క్యూలైన్ల ఏర్పాటు, డ్రైనేజీ, భక్తుల కొరకు కాటేజీలు, సాలహారం కాంపౌండ్ వాల్, ఓహెచ్ ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, ఆఫీస్ బిల్డింగ్, అర్చకులు ఉండేందుకు వసతి గృహాలు, రేగొండ క్రాస్ రోడ్ లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆర్చీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివరించారు. అదేవిధంగా, రూ.59 కోట్లతో బుద్దారం నుండి కొడవటంచ డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే మంజూరు కాబోతున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఎసీఎస్ చైర్మన్ విజన్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాయినేని సంపత్‌రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, ఎర్రబెల్లి రవీందర్‌రావు, పట్టెం శంకర్, మటిక సంతోష్, పాతపల్లి సంతోష్, బోల్లపల్లి చంద్రమౌళి, డైరెక్టర్ మూల ఓంకార్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అయిత ప్రకాష్ రెడ్డికి నాయకుల ఘన సన్మానం





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అయిత ప్రకాష్ రెడ్డి ని భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బడితల వెంకట స్వామి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గోగుల మదన్‌మోహన్, సాయి వాసవీ, మెడికల్ షాప్ నిర్వాహకులు పెంట సదానందంలు ఘనంగా సన్మానించారు. శనివారం ప్రకాష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవిలో ఉండాలని ఆకాంక్షించారు.



మల్హర్ రావు:

రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టిన అయిత ప్రకాష్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, ఇందారపు చెంద్రయ్య, దన్నపనేని సురేష్ రావు, ఆర్ని ఉదయ్ తదితరులు శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కారించి బొకే అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు.

మల్హర్‌రావు:

రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి,బాధ్యతలు చేపట్టిన అయిత ప్రకాష్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మావూరపు వెంకన్న, బూత్ కమిటీ అధ్యక్షుడు కన్నూరి అశోక్, మాజీ వార్డు సభ్యుడు గాజు శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంఛార్జి దొగ్గేల సంపత్, సిద్దిక్, రఘు,నాగబాబు, శంకర్ రాజా, అనిల్, తిరుపతి తదితరులు శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాపూలమాలతో ఘనంగా సత్కారించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి నిర్మూలనకు కృషి: ఎస్పీ కిరణ్‌ఖరే

ఆరు కేజీల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-భూపాలపల్లి/గణపురం



గంజాయి రవాణా చేస్తున్న ముఠాను అరెస్టు చేసి నిందితుల నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 7 గంటలకు గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో గణపురం ఎస్సై సాంబమూర్తి తన సిబ్బందితో కలిసి గాంధీనగర్ క్రాస్ రోడ్ వద్దకు వెళ్లి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనబడ్డారు. వారిని కస్టడీలోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఒక బ్యాగు ఉండగా, అందులో దాదాపు 1/2 కేజీ గంజాయి కనిపించగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, తదుపరి వారు నివాసముంటున్న అద్దె గది గాంధీనగర్ క్రాస్ కి వెళ్లి తనిఖీలు చేపట్టగా అట్టి గదిలో వీరు దాచిపెట్టిన మరో ఐదున్నర కేజీల గంజాయి మరో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరు బీహార్ చెందిన వారిగా గుర్తించామన్నారు. దాదాపుగా ఆరు నెలల ప్రాంతం నుండి ఇక్కడ చెల్పూర్ లోని రైస్ మిల్లులో పని కోసం వచ్చి జల్సాలకు అలవాటు పడి పనిచేస్తున్న డబ్బులు సరిపోకపోవడంతో మీరు గతంలో పరిచయం ఉన్న ప్రదీప్ అనే వ్యక్తిని కాంటాక్ట్ అయ్యి అతని వద్ద గంజాయి కొనుగోలు చేస్తూ ఇక్కడకు తీసుకువచ్చి ఎక్కువ రేట్లకు అమ్ముతూ అలా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటుపడ్డారని విచారణలో ఒప్పుకున్నారు. తదుపరి పంచ్‌ల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేసిన 6 కేజీల గంజాయినీ,ముగ్గురు వ్యక్తుల్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో ఒకరు పరారీలో ఉన్నారు. నిందితుల వివరాలు బీహార్ రాష్ట్రం, నలంద జిల్లా, పరకండి హిస్సా , గౌరీ గ్రామానికి చెందిన గణేష్ ఠాకూర్, మింటు కుమార్, చందన్ పాశ్వాన్, కాగా ఉత్తరప్రదేశ్ కు చెందిన ప్రదీప్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించుటకు జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, గంజయిపై ప్రత్యేక నిఘా పెట్టి గంజాయి నిర్మూలనకు కృషి చేస్తుందని, గంజాయికి సంబంధించిన ఏ సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా గాని స్థానిక పోలీసు అధికారికి చేరవేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి ఆరు కేజీల గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు, చిట్యాల సిఐ డి.మల్లేష్, ఎస్సై ఘనపూర్ సాంబమూర్తి, సిబ్బంది నేతాజీ,శ్రీనివాసులను ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించి, రివార్డు ప్రకటించారు.

వేషాలపల్లిలో.. మౌలిక వసతులు కల్పించాలి..



ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కనీస సౌకర్యాలు కల్పించాలని, వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్‌లలో నివసిస్తున్న మహిళలు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న మహిళలు కనీస సౌకర్యాలు కల్పించలేదంటూ రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కనీస సౌకర్యాలు, కరెంటు మంచినీటి సౌకర్యాలు లేక 546 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, మిషన్ భగీరథ మోటార్లు, కరెంటు సదుపాయం, 15కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని భాస్కర్‌గడ్డ పోచమ్మ గుడి నుండి మీసాలపల్లి డబుల్ బెడ్ రూమ్ ల వరకు రోడ్డు వేయాలని, రోడ్డు కిరువైపులా లైట్లు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ కాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిండి ఉండడం వలన క్రిమి కీటకాలు పాములు ఇండ్లలోకి రాకుండా ఉండడానికి నివారణ చర్యలు చేపట్టాలని, కాలనీలలో వీధి దీపాలు, సెప్టిక్ ట్యాంక్ ల ద్వారా వచ్చే నీరు కాలువలోకి పోవడానికి మోరీ నిర్మాణం చేపట్టాలని పారిశుద్ధ్య కార్మికులు రోజువారి చెత్తను సేకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాలనీ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం గాంధీనగర్, బుద్ధారం గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

అనారోగ్యంతో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో చోటుచేసుకుంది. కొయ్యూర్ ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం తాడిచెర్ల గ్రామానికి చెందిన మేనం నరేశ్ (25) కాపురంపల్లిలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ, ఓసిపి బ్లాక్-1లో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు నరేశ్ ఆరు నెలలుగా పైల్స్ సమస్యతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్న కూడా తగ్గలేదు. దీంతో బాధ భరించలేక జీవితంపై విరక్తి చెందిన అతడు శుక్రవారం తెల్లవారుజామున ఇంటిముందు ఉన్న రేకుల షెడ్డు వాసానికి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలిపారు. మతుడి సోదరుడు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై వెల్లడించారు.

మనోవేదనతో వ్యక్తి మృతి..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాంగ్రెస్ పార్టీ మహా ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి ఇటీవలే రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోగా మానసిక వేదన. శారీరిక వేదన తో గుర్రై ఆదివారం వారి తండ్రి ముకులోత్ దేవ నాయక్ చనిపోయారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ ఉంటుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. గీత కార్మికుడికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య గత సంవత్సరం క్రితం వత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి తాటికల్లు గీస్తుండగా ప్రమాదశాత్తు మోకు జారీ చెట్టు పైనుండి కింద పడడంతో నడుము విరిగిపోవడం జరిగింది. హాస్పిటల్ కు తీసుకువెళ్లి సర్జరీ చేపించినా కూడా లాభం లేకుండా పోయింది. నడుము విరగడం వల్ల కాళ్లు సచ్చుబడి పోయాయి. దీంతో మంచానికే పరిమితమయ్యాడు నిరుపేద కుటుంబం కావడంతో అతని భార్య కుటుంబ బరువు బాధ్యతలు తనపై వేసుకొని ప్రతిరోజు కూలి పనికి వెళ్తుంది. కాని వచ్చే డబ్బులతో కుటుంబం గడవడమే కష్టంగా మారడంతో వారి పరిస్థితి చాలా దయనీయంగా మారింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ శనివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈకార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, చిట్యాల మండల్ ఇన్‌ఛార్జ్ లౌడియ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సురేష్ హాస్పటల్‌లో.. ఆర్థోపెడిక్ వైద్య సేవలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం, మహదేవపూర్, మహా ముత్తారం, మల్హర్, పలిమెల మండలాల ప్రాంత ప్రజల ఆరోగ్యమే సురేష్ హాస్పిటల్ వారి బాధ్యతగా భావిస్తూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ మేనేజర్ డైరెక్టర్ వి.సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ లో గోల్డ్ మెడల్ సాధించిన రత్న కార్తిక్ రెడ్డి (ఎంఎస్‌ఆర్థో)చే సురేష్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ పేషేంట్స్ ఈ నేడు(ఆదివారం) చూడనున్నారు. ఎముక సంబంధిత వ్యాధులు కల్గిన రోగులు నేటి నుండి ఫోన్ బుకింగ్స్ ద్వారా టోకెన్ తీసుకునే అవకాశం కలదని, ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు పూర్తి వివరాలకు సురేష్ హాస్పిటల్ కాటారం మొబైల్8008406345 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గర్భిణీలకు టీకాలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో అంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ సము ద్రాల విజయకుమార్ ఆధ్వ ర్యంలో గర్భిణీ స్త్రీలకు టీకాలు వేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన టీకాలు, పోషకాహారం గురించి అవ గాహన కల్పించారు.ార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసుకలి ఏఎన్ఎం శైలజ ఆశ వర్కర్లు, శ్రీదేవి, సారక్కలు పాల్గొన్నారు.

రేపటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఈ నెల 15న హన్మకొండ కలెక్టరేట్ లో రైతు భరోసాపై మంత్రులతో జరిగే సమీక్షలో పాల్గొనాల్సి ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్టు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సాధారణ బదిలీల ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా జిల్లా అధికారులు ఆ ప్రక్రియలో నిమగ్నమైనందున వారెవరు కూడా అందుబాటులో ఉండనందున రద్దు చేస్తున్నామని, జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

మహాసభల కరపత్ర ఆవిష్కరణ



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మూఢనమ్మకాల నిర్మూలన కోసం శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం గడిచిన ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా శాస్త్రీయదృక్పథంతో పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. శనివారం మండల కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రజా వైద్యులు డాక్టర్ జీవై .సోమయ్య, భారతనాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య తో కలిసి రాష్ట్రస్థాయి మూడో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా మూఢనమ్మకాలను వీడాలని మూఢత్వంలో మునిగి దొంగ బాబాల చేతిలో మోసపోవద్దని తెలిపారు. మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలను తొలగించేందుకు ఏర్పాటు చేస్తున్న నాస్తిక మహాసభలు పిఆర్‌రెడ్డి భవన్ హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ఎదురుగా వడ్డేపల్లి రోడ్డులో డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో ఈనెల 24న నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల, మతం, మూఢనమ్మకాలకతీతంగా నడుచుకొనుకునే వారు అధికసంఖ్యలో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసులాది ప్రశాంత్, బీరెల్లి రవివర్మ, కాకర్ల కృష్ణకుమార్, పసులాది యాకయ్య, చిట్యాల కొండయ్య, శంకర్, ఎల్లయ్య, సోమయ్య, రాజు, సోమచందర్, బొట్టు శ్రీధర్‌లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. లయన్ డిస్టిక్ 320 గవర్నర్ కుందూరి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అధ్యక్షులు గాదే నర్సింలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెర్రి వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బండ బిక్షపతి, పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు కామునిశ్రీనివాస్ బాబు, పాముని భరత్ తదితరులు పాల్గొన్నారు.

కల్లెంలో పోలీసు కళాజాత



నవతెలంగాణ-లింగాలఘనపురం

వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం శుక్రవారం రాత్రి 9.30 గంటల పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లెంగ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, కొత్త చట్టాల గురించి వివరిస్తూ డయల్100, ఈవ్‌టీజింగ్, సీసీటీవీ కెమెరాలు, మూడ నమ్మకాలపై మ్యాజిక్‌షో, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి వివరించారు . ఈ కార్యక్రమానికి కానిస్టేబుల్, ఆఫీసర్ భాస్కర్ , కళాబందం ఇంచార్జి మహిళ ఏఎస్ఐ నాగమణి , సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్రాజ్, నారయణ, చిరంజీవికి, ప్రజలు పాల్గొన్నారు.

నేలపోగులలో ఉచిత మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నేలపోగుల గ్రామంలో మాజి ఎంపీటీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ వద్ద మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల బందం చేత ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంజీవకు ఉద్యమ గానకోకిల పురస్కారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంజీవ ఉద్యమ గానకోకిల పురస్కారాన్ని ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్‌కి సంస్థ ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ చేతుల మీద శనివారం అందుకున్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఉద్యమ సంస్థ ఆవిర్భావం సందర్భంగా ఉద్యమగాయకులు,రచయితలను ఘనంగా సన్మానించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగాల ఘనపురం



మండలంలోని వనపర్తిలో కరెంట్‌షాక్‌కు గురై మరణించిన కుక్కల మల్లేష్, వడిచెర్లలో మరణించిన కూటిగంటి యాదగిరిల పార్థివదేహాలకు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శనివారం పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రంలో కారంపూడి చంద్రయ్య తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, కదారి కృష్ణ, దుసరి గణపతి , గ్రామశాఖ అధ్యక్షులు వంచ ఉపేందర్ రెడ్డి, రాజారవీందర్ రెడ్డి, కోతి రాములు, బత్తిని అశోక్, నీలం మోహన్, కాటంకుమారస్వామి, దుసరి సోమనర్సయ్య,బుషిగంపల ఆంజనేయులు, చిటుకుల వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, గండి దశరథ, బెల్లంకొండ ప్రణయ్, గోరిగే రాజ్, గండి సుకేష్‌లు ఉన్నారు.

ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్‌ను సన్మానించిన డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

నవతెలంగాణ-జనగామ



నూతనంగా నియమించబడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సియాసత్ ఉర్దూ దిన పత్రిక ఎడిటర్ మీర్ అలీ ఖాన్‌ను జనగామ జిల్లా కేంద్రంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జనగామకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీని పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో జీవీఎస్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు లకావత్ కిరణ్ నాయక్ , జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు జమాల్ షరీఫ్ లు ఉన్నారు.

మన గ్రామంలో మీసేవా... ఊరురా మీసేవ



- మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరు
- ఆపరేటర్లుగా ఇంటర్ చదివిన సభ్యుడిగా ఎంపిక
- ఒక్కో కేంద్రానికి రూ.2.50 లక్షల రుణం

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలను ప్రతీ ఊరులో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మహిళా శక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయంసహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరీ చేయనుంది. మీసేవా కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను తాజాగా ఆదేశించింది. ఆగష్టు 15నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4525 మీసేవా కేంద్రాలు ఉన్నాయి. వీటిలో స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో దాదాపు 10 వరకు ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు ఉండగా తక్కువ సంఖ్యలో గ్రామాల్లో ఉన్నాయి.

ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు చెల్లింపులు సహా 150కిపైగా, 6 వందలకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు నియోజకవర్గ, మండల కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయంతో ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. గ్రామైఖ్య సంఘాల పేరిట గ్రామైఖ్య విలేజ్ ఆర్గనైజేషన్ పేరిట మహిళా శక్తిసేవా కేంద్రాలను ఎంఎస్, ఎంఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. మీసేవా కేంద్రం ఏర్పాటుకు రూ.2లక్షల 50 వేల రుణాన్ని నిధి ద్వారా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంజూరు చేస్తుంది.

వీటితో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు, కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత ఆయా సంఘాలు ఋణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాలి.

మీ సేవా ఏర్పాటుతో ప్రయోజనం : జిట్టే లింగస్వామి, కొత్తపల్లి



గ్రామంలో మీ సేవా ఏర్పాటుతో ప్రజలకు ఎంతో ప్రయోజనకరం. మీసేవా అం దుబాటులో లేకుండగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఏ దరఖాస్తు చేసుకోవాలన్నా మండల కేంద్రానికి వెళ్ళాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో మాకు ఇబ్బందులు తీరనున్నాయి.

మీ సేవా కేంద్రం రావడం సంతోషం : కడమంచి రాజు, నమిలిగొండ



మా గ్రామానికి మీ సేవా కేంద్రం రావడం ఆనందంగా ఉం ది. ఇకనుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామానికో మీసేవా కేంద్రం అందుబాటులోకి తేవడంతో ప్రజల సమస్యలు తీరనున్నాయి.

జీపీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్లు, సఫాయి, ఎలక్ట్రీషన్, వాటర్ మెన్ల తదితర సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగాఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించినట్లు గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మామిడాల నరసింహులు,కార్యదర్శి శ్రీనివాసచార్యులు తెలిపారు. మహబూబాద్‌లోని కొత్తగూడలో నిర్వహించిన ప్రజాదర్బార్లో మంత్రి పాల్గొనగా సంఘం నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు రెండు మూడు రోజుల్లో జీవో నెం.51ని రద్దు చేసే ఉత్తరం జారీ చేస్తామని వెల్లడించినట్లు వారు తెలిపారు. జీవో 51 తో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగులు నానా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గ్రామపంచాయతీలు అన్ని ఉద్యోగులు గతంలో ఏ విధంగా ఏ హోదాలో పని చేశారో అదే విధంగా పనిచేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మల్టీపర్పస్ విధానం వల్ల గ్రామ పంచాయతీలు పనిచేస్తున్న ఉద్యోగులకు విలువ లేకుండా పోయిందని మంత్రి గారికి విన్నవించినట్లు తెలిపారున్నారు. అలాగే గ్రామ పంచాయతీల పనిచేస్తున్న సిబ్బందికి జీవో 60 ప్రకారం నెలకు 19500 ఇచ్చేటట్లుగా కషి చేయాలని మంత్రికి వివరించినట్లు నాయకులు తెలిపారు. దీనికి వెంటనే మంత్రిగా స్పందించి రెండు మూడు రోజులు ముఖ్యమంత్రితో చర్చించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి



నవతెలంగాణ-జనగామ

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఎస్ఎఫ్ఐ) జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులపై, విద్యపై కనీసం చిత్తశుద్ధిలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కనీసం ఒక్కసారి కూడా విద్యపట్ల మాట్లాడిన దాఖలాలు లేవ న్నారు. పేదవిద్యార్థుల స్కాలర్షిప్స్‌పై ఆధారపడి చదువుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నారన్నారు. పై చదువులకు వెళ్లలేక మధ్యలో చదువు ఆపేయాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపైన ఉన్న సోయి విద్యపై లేదన్నారు.

రూ.7వేల కోట్లు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిశీలించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్నటువంటి రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు అభి, సింహాద్రి, రాకేష్, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్సీ, మైనార్టీ నాయకులు అమీర్ అలీఖాన్



నవతెలంగాణ-జనగామ

మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ నూతన ఎమ్మెల్సీ అమిర్ అలీఖాన్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో జిల్లాముస్లిం, మైనార్టీల సమావేశం జమాల్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లింల అభివద్ధికి, వారి సంక్షేమాని కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల కోసం సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. తన సియాసత్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు చేయుతనిస్తునట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

జనగామ జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ముస్లిం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేయూ ప్రమాద ఘటనలకు ప్రభుత్వామే బాధ్యత వహించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గతకొంతకాలంగా కాకతీయ యూనివర్సిటీ పోతన హాస్టల్ లోని వివిధ రూముల్లో పైపెచ్చులు ఊడి విద్యార్థినిలపైపడి తీవ్రగాయాల పాలవుతున్న ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా అరికట్టే చర్యలు తీసుకోవడంలో సంబంధిత యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కేయూ అధ్యక్షులు అశోక్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెయులోని పోతన హాస్టల్‌లోని పెచ్చు లూడిపోయిన గదులను శనివారం పిడిఎస్‌యు ప్రతినిధి బృందం పరిశీలించారు.

ఈ సందర్భంగా నరసింహారావు, అశోక్‌లు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి తల్లిదండ్రులను వదిలిపెట్టి ఉన్నతవిద్య నభ్యసించడానికి కేయూకు వచ్చిన విద్యార్థినిల ప్రా ణాలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత యూనివర్సిటీ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి లేదా ?అని ప్రశ్నించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే యూనివర్సిటీ అధికారులు హడావిడి చేస్తున్నారని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారే తప్ప ఆచరణలో కనీసం హాస్టల్స్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని తెలిపారు. యూనివర్సిటీ అధికారుల నిరంతర పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు జరుగుతున్నాయని అన్నారు.

హాస్టల్స్‌లో జరిగే ప్రమాదాల వలన విద్యార్థినీలకు ఏదైనా జరగరానిది జరుగి ప్రాణ నష్టం సంభవిస్తే దానికి యూనివర్సిటీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు యూనివర్సిటీ అభిరామ్ రమేష్, పద్మ, నరేష్,అనూష , అఖిల, హైమ, పూజిత, సోనీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడ్డిచేర్ల గ్రామానికి చెందిన కుటికంటి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వారి పార్థివదేహానికి పులమాల వేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోతి రాములు, మాజీ ఉపసర్పంచ్ చిటుకూల వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు కానుగంటి సందీప్, సీనియర్ నాయకులు జోగు పరశురాములు, పసునూరి ఉపేందర్, దయ్యాల అంజయ్య, సనిక మహేష్, కొంగరి స్వామి, దూసరి సోమనరసయ్య, కానుగంటి కిష్టయ్య, బోతకింది కిష్టయ్య, కొంగరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ వేదిక ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సామాజిక న్యాయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన నారగోని పరమేశ్వర్ ను నియమిస్తూ సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు యేశబోయిన సాంబయ్య యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిల్పూర్ మండల కేంద్రంలో పరమేశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, న్యాయ వేదిక పక్షాన సేవలు అందిస్తానని అన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముదిరాజ్‌ల అభివద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, ముదిరాజ్‌లను బీసీ- ఏ లో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. హనుమకొండ పట్టణంలోని మచిలీబజార్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమ్యూనిటీ హాల్ నందు ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను అందించే కార్యక్రమాన్ని సోమవారం నుంచి చేపట్టడంతో పాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రభుత్వం ముందు పలు డిమాండ్‌లను నెరవేర్చాలని రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభాగల కులమైన ముదిరాజ్/ తెనుగోళ్ళు / ముత్తరాసి అయిన తాము సమాజంలో అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని అన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటుతో పాటు ప్రతి సంవత్సరానికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. మత్స్యశాఖలోని సొసైటీలకు ఎన్నికలు జరపాలని, మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని, ముదిరాజ్లకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చొప్పరి సోమయ్య, ఎస్ఆర్ఐ రాజ్‌కుమార్, పిట్టల సత్యనారాయణ, రవి కుమార్, మహేందర్, బయ్య శోభన్, పులి మధు, కుమారస్వామి, సారంగపాణి, సాంబ మూర్తి, విక్రమ్, బుచ్చిరాజు, సదానందం, హరికృష్ణ, ప్రకాశ్, సమ్మయ్య, సాంబయ్య, వెంకటస్వామి, రవీందర్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో బచ్చన్నపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్‌టీచింగ్ స్టాఫ్ స్వీపర్/స్కావెంజర్ పోస్ట్ కోసం కాంట్రాక్టు పద్ధతిన పనిచేయడం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ గీత అన్నారు. కనీసం 7వ తరగతి విద్యార్హత కలిగిన మండల పరిధిలోని మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తి గల మహిళలు 2024 జూలై 15న సాయంత్రం 5 గంటలలోపు కస్తూరిబా విద్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నెల్లుట్ల బ్రిడ్జి వద్ద మినీ గూడ్స్ వాహనంలో తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. శనివారం పోలీస్ సిబ్బంది వడిచర్ల, నవాపేట, కొత్తపల్లి, పటేల్ గూడెం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ నెల్లుట్ల వస్తుండగా నెల్లుట్ల బ్రిడ్జి వద్ద మినీ గూడ్స్ వ్యాన్ పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దుబ్బతండా చెందిన మోహన్, వాలు అనే ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా తొర్రూరు, దంతాలపల్లి మండలాల్లో ప్రజా పంపిణీ బియ్యాన్ని రూ.10లకు ఒక కిలో చొప్పున కొనుగోలు చేసి ఎక్కువ ధరకు కోళ్ల ఫామ్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపారు.

గూడూరు గ్రామంలో డంపు చేసి కామారెడ్డి నుండి బయలుదేరి నెల్లుట్ల పోలీసు పెట్రోలింగ్ వెహికల్ కు పట్టు పడ్డారు. పంచనామ నిర్వహించి 42 సంచుల బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఎస్పీ నియోజక వర్గ ఇంచార్జీ జలగం ప్రవీణ్ పిలుపునిచ్చారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమిద్దామని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



బెల్లయ్య నాయక్ ను కలిసిన ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:
తెలంగాణా సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని, తెలంగాణ స్టేట్ షెడ్యూల్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ను శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, చరణ్ రెడ్డి, బయ్యారం గార్ల సొసైటీ ఛైర్మన్‌లు మూల మధుకర్ రెడ్డి, వడ్లమూడి దుర్గాప్రసాద్, భూక్య ప్రవీణ్‌నాయక్, వేల్పుల శ్రీనివాస్, రాసమల్ల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటపతి, చెరుకుపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోరుడి నిరసనకు స్పందన..

తాత్కాలిక పనులు ప్రారంభం..



నవతెలంగాణ-మరిపెడ:
మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డులో గత కొన్ని రోజులుగా వీధి రోడ్లన్నీ బురదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ వీధిలో దారి బాగు చేయాలని ముక్తార్ అహ్మద్ అనే ఓ వ్యక్తి చేపట్టిన నిరసనకు, పోరాటానికి ప్రజలు మద్దతు పలికారు. ఈ నిర్లక్ష్యానికి పాలకవర్గం బాధ్యత వహించాలని పట్టణ ప్రజలు వారిపై ఆగ్రహం చేశారు. ఎట్టకేలకు శనివారం తాత్కాలిక ఉపశమనం లభించింది. తన వీధి కోసం పోరుడు చేస్తున్న కృషిని సామాజిక మాధ్యమాల్లో పలువురు షేర్ చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, కమిషనర్ కుమారస్వామిలు స్పందించారు. శనివారం పూల బజారులోని ముక్తార్ అహ్మద్ వీధిలో కంకర మిశ్రమంతో తాత్కాలిగా రోడ్డు పోశారు. ఈ సందర్భంగా ముక్తార్ మాట్లాడుతూ తాత్కాలిక పనులు కాకుండా పూల బజార్ లో డ్రైనేజీలు, సీసీలు నిర్మించాలని, వాటితోనే ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయన్నారు. త్వరలో శాశ్వత పరిష్కారం చూపించకపోతే మళ్లీ దీక్ష చేస్తానన్నారు. ఈ సందర్భంగా వీధిలో సీసీ రోడ్డు మంజూరు చేశామని టెండర్లు కాగానే రోడ్డు పని ప్రారంభిస్తామని మున్సిపల్ అధికారులు ఆ బజార్ ప్రజలకు తెలిపారు. తాను నివాసం ఉంటున్న కాలనీ కోసం, అంతర్గత రోడ్ల కోసం నిరసన చేపట్టి అధికారి యంత్రాంగాన్ని కదిలించిన ముక్తార్ అహ్మద్‌కు కాలనీవాసులు జేజేలు పలుకుతూ అభినందించారు. అందుకే సమస్యల పరిష్కారం కోసం ఏకైక మార్గం పోరాటమని స్ఫూర్తిని ఆ కాలనీ యువకుడు రగిలించారు. ఇప్పటికైనా అధికారులు ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు.

అర్హులైన దళితులకు న్యాయం చేస్తాం..

కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:
దళితులకు మూడెకరాల భూమి పంపిణీలో అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన పలువురు దళిత నాయకులతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మూడు ఎకరాల భూమి పంపిణీ చేయడంలో అప్పటి నాయకులు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనర్హులను ఎంపిక చేశారన్నారు. పెద్దవంగరలో మూడెకరాల భూ పంపిణీకి 11 మందిని ఎంపిక చేయగా, వారిలో అనర్హులు ఉన్నారని, గతంలో గ్రామానికి చెందిన దళితులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ చేసి, అర్హులను ఎంపిక చేయాలని అప్పటి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయినా సంబంధిత అధికారులు గతంలో ఇచ్చిన 1-బి రద్దు చేయకుండా, కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పెద్దవంగర దళితులకు మూడెకరాల భూ పంపిణీ లో అర్హులను గుర్తించి, న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చిలుక సోమయ్య, జలగం సోమయ్య, చిలుక వెంకటయ్య, జలగం బక్కమ్మ, ఈదురు శ్రీను, బంగారు వెంకన్న, ఓరిగంటి సరోజ, సంకినేని ఉపేంద్ర, సుంకరి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ, పదోన్నతులపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పాఠశాలకు నగదు, బ్లాక్‌బోర్డులు అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులలో భాగంగా బ్రాహ్మణపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు ఎండీ.రఫీ, వై.హేమన్‌రెడ్డి, వి శ్రీనివాస శర్మ స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందారు. వీరితోపాటు కె.కిరణ్ కుమార్, కె.లావణ్యలు బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు అధ్యక్షతన వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు, బదిలీలు పూర్తి కావడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు ఉపాధ్యాయులకు పదోన్నతులు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి వేరే పాఠశాలలకు వెళ్లిన సందర్భంలో ఉపాధ్యా యులు ఎండీ.రఫీ పాఠశాల అభివృద్ధికి రూ.పదివేల నగదు అంద తజేశారు. కె.కిరణ్‌కుమార్, కె.లావణ్య రూ.పదివేలతో పాఠశాలలో బ్లాక్ బోర్డులు చేయించడానికి ముందుకు వచ్చారు. అదేవిధంగా హేమన్ రెడ్డి, శ్రీనివాస శర్మ పాఠశాలకు రూ.2 వేల విలువగల మైక్ మౌత్ పీసులు బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మౌనిక, మాడిశెట్టి.సూర్య ప్రకాష్, జి.పవన్‌రాజ్, వి.శ్రీదేవి, బి.కృష్ణమూర్తి, బొడ్డుపల్లి.శంకర్, రాచకొండ ఉపేందర్, కుప్పం.సూర్య తేజ, బానోతు.శంకర్, జిల్లెళ్ల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తజి.నాగేశ్వరరావు, కొమ్ముగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సంగీత నాటక అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ అలేఖ్యకు ఘన సన్మానం..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:
తెలంగాణ సంగీత నాటక అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పుంజాల అలేఖ్య వినయ్‌కుమార్ లను శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని రవీంద్రభారతిలో కేసముద్రం మున్నూరు కాపు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి, కేసముద్రం మండల మున్నూరు కాపు సంఘం, మున్నూరు కాపు సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్, మున్నూరు కాపు సంక్షేమ సంఘం కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం (చంటి), అయ్యగారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు మామిడి అశోక్, మాదాసు సారంగం బనిశెట్టి లోకేష్ తదితరులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం...



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రూ.49 లక్షల 4 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

నవతెలంగాణ-తొర్రూరు:
రాష్ట్రంలో ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన ప్రజలు అనారోగ్యానికి గురైన 185 మంది బాధితులకు రూ.49 లక్షల 4 వేల చెక్కులను అందజేశామన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కరికి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యానాయక్, రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, రవీందర్‌రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం.. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం..





సీపీఐ మండల కార్యదర్శిగా బైస స్వామి

సహాయ కార్యదర్శులుగా తూటి వెంకటరెడ్డి,

చిర్ర సత్యనారాయణలు నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు:
నెల్లికుదురు సీపీఐ మండల కార్యదర్శిగా బైస స్వామి, సహాయ కార్యదర్శులుగా తూటి వెంకటరెడ్డి, చిర్ర సత్యనారాయణలను నియమించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి తెలిపారు. మండల కేంద్రంలో సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించి ఎన్నిక చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి; సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి.అజయ్‌సారథిరెడ్డిలు మాట్లాడుతూ నెల్లికుదురు మండలం మునుగలవీడు గ్రామానికి చెందిన బైస స్వామి సీపీఐ పార్టీ కార్యక్రమంలో చురుకైన వ్యక్తిగా పాల్గొని మండలంలో ప్రజా సమస్యల కోసం ఉద్యమించిన బైస స్వామిని పార్టీ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సహాయ కార్యదర్శులుగా తూటి వెంకటరెడ్డి మొదటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రస్తుతం సీపీఐ మండల సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న నేపథ్యంలో మరోసారి పార్టీ నాయకత్వం వెంకట్ రెడ్డి కి సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మరో సహాయ కార్యదర్శిగా చిర్ర సత్యనారాయణ పార్టీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తూ పలు ప్రజా సంఘాల్లో చురుకుగా పని చేస్తున్నందున పార్టీ గుర్తించి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతన మండల కమిటీ అయినా సందర్భంగా బైస స్వామి, తూటి వెంకటరెడ్డి చిర్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. ఈ సందర్భంగా తమను ఎన్నిక చేసినందుకు సీపీఐ రాష్ట్ర జిల్లా డివిజన్ మండల గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నింగికెగిసిన విప్లవోద్యమ కెరటం గణేష్..

14వ వర్ధంతి.. ఘన నివాళి..

నవతెలంగాణ-బయ్యారం:
నక్సల్ భరీ ప్రేరణతో నింగికెగిసిన విప్లవోద్యమ కెరటం గణేష్ అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గణేష్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1969 నుండి ఖమ్మం, వరంగల్, త కరీంనగర్ నుండి శ్రీకాకుళం వరకు ఉవ్వెత్తున ఎగిసిన ఒక విప్లవోద్యమం ప్రజల నుండి సమరశీలమైన కార్యకర్తలను తయారు చేసిందని, ఆ కోవలోనే గణేష్ వస్తాడన్నారు. అటువంటి ఉద్యమంపై ఒకవైపు గ్రామాల్లో పెత్తందారులు, మరోవైపు పాలకవర్గాలు ముప్పేట దాడి చేశాయని, విప్లవోద్యమం పేరుతో కొన్ని పార్టీలు ప్రజల పై దాడి చేసినప్పుడు కొత్తగూడ ప్రాంతంలో పదుల సంఖ్యలో కార్యకర్తలు తమ ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. ప్రజా ఉద్యమాన్ని అణచడం కోసం రాజ్యం కక్ష కట్టి ఆఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న గణేష్ ను అతికిరాతకంగా బూటకపు ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం, పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బిబీండ్ల సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, ఏనుగుల మురళి, కూనూరి యుగంధర్, రెడ్డిమల్ల విశ్వనాథం, జర్రిపోతుల బుచ్చయ్య, నిడికొండ మహేష్, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కాలువలు పారేదేలా.. పంటలు పండేదేలా..

పెద్ద చెరువు తూముల ద్వారా రైతులకు సాగునీరు

మరమ్మత్తులు చేస్తే 3 వేల ఎకరాలకు నీటి సౌకర్యం

నూతన పాలకులు స్పందించాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-గార్ల:
పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా మండలంలోని సీతంపేట గ్రామ సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు లో తలాపున నీళ్లున్న పంటలకు అందించలేని దుస్థితి దాపురించిందని చెరువు ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలానికే పెద్ద చెరువుగా ఉన్న ఈ చెరువు నుండి నాలుగు ప్రధాన తూము లు సంగళ్లతూము, మైసా తూము, నక్కల తూము(చింత ముత్తయ్య), సున్నం తూముల ద్వారా వరి పంటలకు సాగునీటిని సంవృద్ధిగా అందిస్తున్నాయి. గార్ల పెద్ద చెరువు ఆయకట్టు క్రింద అధికారికంగా, అనధికారికంగా మొత్తం సుమారుగా 3 వేల ఎకరాల భూములు సాగు అవుతున్నాయి.

పూడుకుపోతున్న చెరువు తూములు..

చెరువు కు ప్రధానంగా ఉన్న నాలుగు తూము ల నుండి పంట పొలాలకు సాగునీరు అందుతోంది. కాగా ఈకాలువలను పట్టించుకునే నాధుడే లేకపోవడం వలన కాలువలలో విపరీతంగా పిచ్చి చెట్లు పెరిగిపోయాయని, అనేక చోట్ల మట్టి పేరుకుపోయి చెరువు నుండి వచ్చే జలాలు పంట పొలాలకు రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే చెరువులోకి సగం కంటే ఎక్కువ నీరు చేరుకుందని, ఒక్క సారి కుండపోత వర్షం కురుస్తే బయ్యారం చెరువు అలుగు నుండి ఎర్ర కాలువ ద్వారా గార్ల పెద్ద చెరువు నిండితే పంట కాలువల మరమ్మత్తు పనులు చేయడానికి ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే మరమ్మత్తులు చేయాలి..

చెరువుకు ఉన్న తూము కాలువలలో అక్కడక్కడ పేరుకుపోయిన మట్టిని తొలగించి, కాలువలలో దట్టంగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగిస్తే తూము కాలువల ద్వారా సాగునీటి జలాలు రైతుల పొలాలకు చేరుకోవడం ద్వారా వేలాది ఎకరాల్లో వరి పంటల ను సాగు చేసుకుంటారు. ఈ చెరువు క్రింద దాదాపుగా సగం చేరుకున్న నీటి కే ఆయకట్టు రైతులు వరి నారుమళ్ళు పోసుకొని, పంట పొలాలను దున్నుకొని సాగు కు సిద్ధంగా ఉన్నారని, చెరువులో కి పూర్తిగా నీరు చేరి నాట్లు వేయక ముందే అధికారులు మేలుకొని కాలువలకు మరమ్మ త్తులు చేయించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నూతన ప్రభుత్వ పాలకులు పట్టించు కోవాలి



గత కొన్ని సంవత్సరాలు గా చెరువు కు ఉన్న మైసా కాలువ తూము మరమ్మత్తులకు గురి కావడం వలన ఈ కాలువ క్రింద సాగు అవుతున్న పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు.సిమెంట్ తో గోడలు కట్టడం ద్వారా పూర్తి పంటలకు సాగునీటి ని అందించవచ్చు.నక్కల తూము కు రైతులు తాత్కాలికంగా సాగునీరు రావడానికి బుర్రలను ఏర్పాటు చేసుకున్నారని పటిష్ఠంగా తూము నిర్మాణం చేపట్టాలని, మిషన్ కాలువకు షట్టర్ ను ఏర్పాటు చేయాలని నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు కొండంత ఆశలను పెట్టుకున్నారు.దీర్ఘకాలికంగా ఉన్న తూముల మరమ్మత్తుల సమస్యలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టించుకొని రైతుల కు సాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

తూములకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి..

గడ్డిపాటి రాజారావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు



గార్ల పెద్ద చెరువు కు ఉన్న మైసా తూము, నక్కల తూము ల నుండి పూర్తి స్థాయిలో సాగు నీరు రాక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఈ తూము లకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక దష్టి సారించాలి.

నాట్లు ప్రారంభానికి ముందే

కాలువలలో పిచ్చి చెట్లు తొలగించాలి

కందునూరి మహేశ్వరావు, ఆయకట్ట రైతు,

గార్ల మాజీ ఉప సర్పంచ్



గార్ల పెద్ద చెరువు క్రింద సాగయ్యే పంటలకు సాగునీరు అందించేందుకు నాట్లు వేయక ముందే కాలువల లో చెట్లు, మట్టి పూడికతీత పనులు చేపట్టాలి. కాలువలో పిచ్చి చెట్లు, పొదలు ఉండటం వలన రాత్రి సమయంలో నీళ్ళు పెట్టేందుకు వెళ్ళే రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.



ప్రయాణిస్తున్న అటో నుండి పడి.. మహిళకు తీవ్రగాయాలు..

నవతెలంగాణ -మరిపెడ
ప్రయాణిస్తున్న ఆటో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఓ గిరిజన మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మరిపెడ మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని దగ్య తండాలో సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకోగా శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అజ్మీర తండకు చెందిన అజ్మీర విజయ తన కుమార్తెను అత్తఇంటి వద్ద తోలి వస్తుండగా,మండలంలోని స్టేజి తండా పరిధిలో బుడ్డ తండా కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అదే తండాకు చెందిన నవీన్ అనే యువకుడు ఆటో లో ఎరువుల బస్తాల లోడ్ తో తానంచర్ల ఉప్పల్ మీదుగా అజ్మీర తండాకు వెళుతుంది. తన తండాకి ఆటో వెళుతుందని మహిళా ఆటో ఆపి డ్రైవర్ పక్కన కూర్చుంది. దీంతో ఓవర్ లోడ్ తో అతివేగంగా వెళుతున్న ఆటో గుంతలు గుంతలు రోడ్లపై ప్రయాణిస్తుండగా జారిపడింది. జారిపడిన మహిళ కాలుపై ఆటో వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఎ108 ద్వారా మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంతో ఓవర్ లోడ్ తో వెళ్లిన ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మహిళకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్‌ఘాతానికి రిఫ్రిజిరేటర్ దగ్ధం..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:
కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గంట వీరయ్య ఇంట్లో రాత్రి 1 గంట ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రిఫ్రిజిరేటర్ దగ్ధమైంది. నగదు 25000/- బట్టలు, ఇతర వస్తువులు కాలి బూడిద అయినట్లు తెలిపారు. సుమారు రూ.50వేల నష్టం జరిగినట్లు అంచనా వేశారు.



శ్రీచైతన్య విద్యార్థుల ఆధ్వర్యంలో.. గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ



నవతెలంగాణ-మహబూబాబాద్
శ్రీ చైతన్య విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కృష్ణా కాలనీలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్మార్ట్ లివినింగ్ ప్రోగ్రాంలోని గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో ద్వారా సమాజానికి, ప్రకృతికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలని అదేవిధంగా, అడవుల శాతం పెంచి ప్రకృతిని సమతుల్యం వివిధ నినాదాలతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అవగాహన పెంచారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులు దాసరి మధు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులకు తరగతి బోధనే కాకుండా సమాజం పట్ల అవగాహన, బాధ్యత నేర్పించాలని సంకల్పంతో ప్రతినెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈ జూన్ మాసంలో గ్రీన్ ఇండియా మిషన్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి బాధ్యతగా ఒక మొక్క నాటాలని సంకల్పించారు. అదేవిధంగా సమాజంలోని వివిధ రంగాల వారికి అవగాహన కల్పించే విధంగా వివిధ ప్లకార్డ్స్ తో నినాదాలు చేస్తూ పురవీధుల గుండా హోరెత్తించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ శ్రీమల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ రావు , పాఠశాల డీన్ నరేష్ , లక్ష్మీనారాయణ , పీఈటి యాకన్న, ఏవో సుధాకర్‌లు పాల్గొన్నారు.

నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి: ఎంపీడీవో



నవతెలంగాణ-పెద్దవంగర:
నివాస గృహాలు, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో నీరు నిల్వ ఉండడం తో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తో కలిసి పలు వీధులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నీరు నిల్వ తో ప్రస్తుత సీజన్ లో అనేక రకాల విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పలు వీధుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తామని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పెరగూడెం గ్రామంలో కొనసాగుతున్న అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ప్రతి మొక్కకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, చిలుక యాకయ్య, చిలుక వెంకన్న, చిలుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళా..

నవతెలంగాణ-మహబూబాబాద్
పంట మార్పిడి చేసి ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేలా ను జూలై 14 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు చేపడుతున్నామని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి. జినుగు. మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున జిల్లా లో నీటి వసతి వున్న ప్రతి రైతు పంట మార్పిడి చేసి ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఎకరానికి నికర ఆదాయం పొందాలని తెలిపారు. తొర్రూరు మండలం హరిపిరాలలో జరిగే ఈకార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
ఆదివారం | జులై 14, 2024 | www.navatelangana.com

రోడ్లపై ఇసుక లారీల నిలుపుదల

టీఎస్ ఎండీసీ పీవోను నిలదీసిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలో నడుస్తున్న ఇసుక ర్యాంపుల వలన ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని ఇసుక లారీలు రోడ్డుపై నిలుపుదల చేస్తే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనిటీఎస్ ఎండీసీ పీవోను శనివారం సీపీఐ(ఎం) నాయకులు నిలదీశారు. ప్రధాన రహదారిపై పాత్రాపురం నుంచి మండల కేంద్రం వరకు రోడ్లకు ఇరువైపులా లారీలను నిలిపి వేయడంతో 35 కిలోమీటర్ల వరకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అటుగా వచ్చిన తెలంగాణ మైనింగ్‌డీసీ పివో శ్రీరాములు వాహనాన్ని అడ్డుకుని ప్రశ్నించారు. రేపటి నుంచి నాలుగు రోజుల పాటు లోడింగ్ నిలుపుదల చేస్తామని మండలంలో ఉన్న ర్యాంపుల,



అనుగుణంగా ఇబ్బందులు తలెత్తకుండా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. లారీ డ్రైవర్ల దగ్గర ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్లు అదనంగా ఒక్కొక్క లారీకి రూ.4వేలు వసూలు చేస్తున్న విషయాన్ని పీవో దష్టికి తీసుకెళ్లగా ఆ విషయంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, గ్యానం వాసు, కట్ల నరసింహచారి, కోకిల మాణిక్యం, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని కాసిందేవిపేట గ్రామానికి చెందిన గుండాల రవి, కొండబోయిన మల్లయ్య, మదనపల్లి గ్రామానికి చెందిన బాల్గూరి సత్యంలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్ శనివారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబాలకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్య క్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ స్వామిరావు, కొత్తూరు అధ్యక్షుడు రామారావు, కవ్వంపెల్లి బాబు, భాస్కర్, అంకూస్, నర్సయ్యఉన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నల్లతీగల సాయమ్మ శనివారం మృతి చెందగా పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్‌ఖన్నా మృతు రాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.4వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు జన్ను రాములు, శ్యామ్‌రావు, రామారావు, రాజు, సాంబరాజుఉన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ ప్రాథమికోన్నత పాఠశాలలో పదోన్నతి పొంది బది లీపై వెళ్లిన సాయిలు, వెంకట రమణ, రాజేంద్ర ప్రసాద్, రవీందర్ లకు వీడ్కోలు, అలాగే ఇదే పాఠశాలకు బదిలీ పై వచ్చిన బాబు, పద్మ, లావణ్యరఘు తదితర ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వర్ ఆధ్వర్యం లో శనివారం స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.బదిలీ పై వెళ్లిన సదరు ఉపాధ్యాయులు వాటర్ ప్యూరి ఫైర్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలక్ష్మిపాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,కల్పన తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామం నుంచి టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం వరంగల్ ఎం పీ కడియం కావ్య విజయోత్సవ సభ కార్యక్రమం లో భాగంగా జమాల్ పురం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కారింగుల అరవింద్, ఉపాధ్యక్షుడు బండి దేవేందర్, శామంతుల రమేష్,దుడ్డు రాకేష్ లకు ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, వరంగల్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య యాదవ్, బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, బాలే మల్లేశం పాల్గొన్నారు.





ఛీ.. కంపు

నెక్కొండకు వెళ్లే

రహదారిలో భరించలేని దుర్వాసన

తిన్న ప్లేటన్నీ రోడ్డుపై పడేస్తున్న

బిర్యానీ సెంటర్ల నిర్వాహకులు

అధికారులు పట్టించుకుని

చర్యలు చేపట్టాలని ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి నుంచి నెక్కొండకు వెళ్లే దారిలో ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డుపై వెళ్లాలంటేనే భరించలేని దుర్వాసన వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్ల నిర్వాహకులు తిన్న ప్లేట్లను, మద్యం బాటిళ్లను, వ్యర్థాలను నెక్కొండకు వెళ్లేదారిలో ఉన్న డంపింగ్ సమీపంలో వేయడంతో రోడ్డంతా కంపు కొడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అయితే బిర్యానీ సెంటర్ల నిర్వా హకులు బాధ్యతగా డంపింగ్‌యార్డులో వేయాల్సిన చెత్తాచెదారాన్ని రోడ్డుపైనే వేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా బిర్యానీ సెంటర్లను నిర్వహిస్తూ కనీస బాధ్యత లేకుండా బిర్యానీ వర్థాలు, పేట్లను ఎక్కడబడితే అక్కడ వేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు స్పందించాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులకు నాణ్యమైన సంపూర్ణమైన విద్యను అందించాలని, విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై కూడా అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో సమగ్ర శిక్ష నిధులతో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులను కలెక్టర్ టిఎస్ దివాకర, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు, సదుపాయాలు కల్పిస్తున్నామని పదో తరగతి నుంచి కస్తూర్బాగాంధీ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి ఇంట ర్మీడియట్ విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, జీసీడీవో రమాదేవి, తహసిల్దార్ సజన్‌కుమార్, కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తాడ్వాయి : విద్యార్థినులు గొప్ప స్ఫూర్తితో విద్యను అభ్యసించాలని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మండలంలో సమగ్ర శిక్ష నిధులతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదుల, వసతి గహ భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని బాలికలు విద్యకు దూరమవుతున్నారని ఉద్దేశంతో కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి , డీఈవో పానిని, జీసీడీవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయ బందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తాం

గిరిజన ప్రాంతంలో ఉన్నా సమస్యలను పరిష్కారం పరిష్కరిస్తామని, త్వరలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, కొత్త పోడు కొట్టడం మానేసి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని లింగాలలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ , ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి.శ్రీజలతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , తాడ్వాయి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ అప్పయ్య, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో సుమనవాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని 163జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వాజేడు గ్రామానికి చెందిన కాకర్లపుడి సత్యనారాయణరాజు (ఎర్ర బాబు) (75), భార్య కాకర్లపుడి సత్యవతి (65), ఆటో డ్రైవర్ తలండి నాగరాజు (20) ఆటో కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందారు. మరో ఇద్దరు కాకర్లపుడి సత్యనారాయణరాజు, సత్యవతి కుమార్తె సాగిరాజు అనితకు తలకు తీవ్రగాయాలు కాగా మరో వ్యక్తి డ్రైవర్ తోడుగా వచ్చిన పెనుమళ్ల ఆంజిరెడ్డి తలకు తీవ్రగాయాలు కావడంతో ఏటూరు నాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఐదుగురు కలిసి వాజేడులోని వారి ఇళ్ల నుంచి ఆటోలో ఏటూరునాగారం ఆర్టీసీ బస్టాండ్‌కు అనితను తన అత్తగారింటికి పంపించడానికి తుని బస్సు(వైజాగ్) ఎక్కించేందుకు వస్తున్న క్రమంలో 163 జాతీయ రహదారి హైవే ట్రీట్ వద్ద గత నాలుగు రోజుల క్రితం మతి చెంది ఉన్న పాడేగేదెను ఆటో తప్పించబోయాడు. ఇదే క్రమంలో ఆటో తప్పించే క్రమంలో ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీకొట్టడంతో ముగ్గురు మతదేహాలు చింద్రమయ్యాయి. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో సామాజిక ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి వరంగల్‌కు తరలించారు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై తాజొద్దీన్ తన సిబ్బందితో కలిసి క్షతగాత్రులకు ఆస్పత్రికి తరలించి మిగతా ముగ్గురు మృతదేహాలను ట్రాక్టర్ ద్వారా తరలించారు. జోరు వర్షం కావడంతో రోడ్డుపై వాహనాలు కనిపించే పరిస్థితి లేకుండా పోయింది. కుమార్తెను ఎక్కించడానికి వచ్చి ఇద్దరు దంపతులు మతి చెందడంతో వాజేడు గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. అలాగే డ్రైవర్ నాగరాజు తనకు తోడుగా మరో వ్యక్తి అయిన పెరుమళ్ల ఆంజిరెడ్డిని కూడా తెచ్చుకోవడంతో అతడు కూడా ఈ ప్రమాదంలో గాయపడడం బాధాకరం. ఢీకొట్టిన కంటైనర్ డ్రైవర్ పారిపోతుండగా జగన్నాథపురం వద్ద గ్రామస్తులు అడ్డుకొని వాహనాన్ని నిలిపి వేశారు. కంటైనర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.